క్లుప్తంగా

షటిల్ బ్యాడ్మింటన్‌తో శారీరక, మానసిక ఉల్లాసం

బోట్‌క్లబ్: ప్రతి రోజు షటిల్ బ్యాడ్మింటన్ ఆడటం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం పొందవచ్చునని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అడ్డాల సత్యనారాయణ అన్నారు. ప్రపంచ బ్యాడ్మింటన్ దినోత్సవాన్ని స్థానిక రాంకోస షటిల్ బ్యాట్మింటన్ కోర్టులో బుధవారం నిర్వహించారు. విజేతలను అడ్డాల సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఠాగూర్, సుధీర్, కాటన్, పద్మరాజు, భాను పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామానికి సహకరించాలి


కరప గ్రామసభలో మాట్లాడుతున్న కార్యదర్శి సునీల్‌కుమార్

కరప: ప్లాస్టిక్‌తో వస్తువుల వాడకం నిషిద్ధమని, ఇకపై ఎవరూ వాడకూడదని గ్రామ కార్యదర్శి వి.సునీల్‌కుమార్ కోరారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామప్రజలు సహకరించాలన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ సాదే ఆశాజ్యోతి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. వీధులలో ఇష్టానుసారంగా చెత్త, చెదారం వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లో కానీ, ట్రాక్టర్‌తో పారిశుధ్య సిబ్బంది వచ్చినప్పుడు తడి, పొడిచెత్త విడివిడిగా అందజేసి స్వచ్ఛ గ్రామంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా డంపింగ్‌యార్డుకు అవసరమైన స్థలంసేకరణకు, ఇతర అంశాలపై చర్చించి, గ్రామస్తుల ఆమోదంతో తీర్మానం చేశారు. ఉప సర్పంచ్ భోగిరెడ్డి సూర్యనారాయణ తదితర సభ్యులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్ల జాబితా


కరపలో ఓటర్ల వివరాలు పరిశీలిస్తున్న ఆర్డీఓ సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసరావు

కరప: తప్పొప్పులు సవరించి, దోష రహిత ఓటర్ల జాబితా రూపొందించాలని ఆర్డీఓ ఎస్‌వీవీ సత్యనారాయణ సూచించారు. కరపలో బుధవారం ఆయన పర్యటించి ఓటర్ల జాబితా ఇంటింట సర్వేను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఒకే ఇంటి నంబరులో ఎక్కువ ఓట్లు నమోదై ఉంటే, వారికి నోటీసులు ఇచ్చి, తొలగించాలన్నారు. కరపలో ఇంటి నంబరు 6-80లో 127 ఓట్లు, డోర్‌నంబరు 10-12లో 150 ఓట్లు నమోదైనట్లు గుర్తించారు. దానిపై విచారణ జరిపి, ఫారమ్-8 ద్వారా చిరునామాలు సవరించి ఓటర్ల జాబితాలో పొందుపరచాలని, దొంగ ఓట్లుగా గుర్తిస్తే వాటిని తొలగించాలని ఆర్డీఓ ఆదేశించారు. తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, ఆర్ఐ పేపకాయల మాచర్రావు, పంచాయతీ ప్రతినిధి కె.కేశవరావు, వీఆర్వో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువకుల రక్తదానం

కరప: జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఇద్దరు రోగులకు ఇద్దరు యువకులు రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. కరపకు చెందిన కె.అరుణ, పెదబ్రహ్మదేవం గ్రామానికి చెందిన నూకరాజు అనారోగ్యంతో జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. వీరికి అత్యవసరంగా రక్తం అవసరంకాగా బాధిత కుటుంబీకులు మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలుకు ఫోన్‌చేసి, దాతల నుంచి రక్తం కావాలని అడిగారు. దీంతో ఆయన స్పందించి కరపలోని సీహెచ్ రోహిత్, వి.సందీప్‌లకు తెలపగా, వారు రక్తదానం చేసి రోగులను ఆదుకున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

కరప: ఒక ఇంటివద్ద మెషీన్‌తో శ్లాబ్‌పని చేస్తుండగా విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు రూరల్ మండలం కొవ్వూరు గ్రామానికి చెందిన మేర్నీడి మణికంఠ కరప మండలం ఉప్పలంకలో శ్లాబ్ పనికి వెళ్లాడు. బుధవారం అక్కడ పనిచేస్తుండగా మెషీన్ వైర్లు పాడవడంతో విద్యుదాఘాతంతో ఒక్కసారిగా పడిపోయాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతనిని చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతుని తల్లి మేర్నీడి పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరప ఎస్ఐ నౌడు రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ విజయం తథ్యం

బోట్‌క్లబ్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ విజయం సాధించడం తథ్యమని ఆ పార్టీ యువమోర్చా రాష్ట్ర మీడియా ప్రతినిధి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్రి సత్యనారాయణ రాజు అన్నారు. కాకినాడలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా రాష్ట్ర అధ్యక్షులుగా దగ్గుబాటి పురందేశ్వరిని జాతీయ పార్టీ నియమించిందన్నారు. పార్టీ కార్యకర్తగా, కేంద్రమంత్రిగా మొదలైన ఆమె జీవితం ఎంతో మంది మహిళలకు ఆదర్శమన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం చేయగల సత్తా ఉన్నా నాయకురాలన్నారు.


వరినాట్లు వేస్తున్న రైతు కూలీలు (ఫైల్)


కాలానుగుణంగా ఏపుగా పెరుగుతున్న వరిచేను (ఫైల్)


పండిన సార్వా పంటను కోస్తున్న అన్నదాతలు (ఫైల్)

కాలమా.. కనికరించుమా..

- కార్తెలు అనుకూలిస్తేనే అన్నదాతకు మేలు
- కాలానుగుణంగా జరిగే ఉత్పత్తిలో నాణ్యత
- నేటి పరిస్థితి విభిన్నం.. విచిత్రం
- మారిన కాల గతులు.. పంట కాలాలు

కరప: ఒరేయ్ అబ్బాయ్.. ఏం పిల్లల్రా మీరు.. ఇంత పని చేసి అంతలా అలసిపోతారు.. అవున్లే.. మీరు తినే తిండిలో బలమేదీ.. మా కాలంలోనా.. రాళ్లను అరాయించుకునేవాళ్లం. ఏకబిగిన పది వర్లాంగులు నడిచెళ్లిపోయేవాళ్లం. హ్మ్.. రోజులు మారాయి. కాలాలూ మారిపోతున్నాయ్. ఆ తిండి ఇప్పుడొస్తుందా.. అంటూ నిష్ఠూరాలు మనకి అడపా దడపా విని పిస్తూనే ఉంటాయి. నిజమే కదా.. ఏడాదిలో వచ్చే 27 కార్తెలకు అవినాభావ సంబంధం ఉంది. ఆకుమడి మొదలుకొని నూర్పిళ్ల వరకు ప్రతి దశను ఏయే కార్తెలలో ఏ రకం మట్టిలో ఏ రకం పంట లేదా విత్తనం వేయాలి? వాటిని కచ్చితంగా ఎలా అమలు చేయాలి? దాని ఫలితం ఏమిటి? దిగుబడి ఉన్నతి ఏమిటి? ఉత్పత్తిలో నాణ్యతా ప్రమాణాలు ఏ మేరకు ఉంటాయి తదితర విషయాలన్నీ నాటి తరం అన్నదాతకు వెన్నతో నేర్పిన విద్య.

ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడే మనం కార్తెలకు అనుగుణంగా ప్రకృతి అనుకూలిస్తేనే పండిన పంటలు ఇంటికి చేరి, ఆనందంగా గడుపుతాం. లేకపోతే కన్నీటి సాగు తప్పదు. ప్రకృతిని నిశితంగా పరిశీలించి, సంభవించే కాలాలను నాటి పెద్దలు నిర్దేశించారు. రుతువులతోనే ప్రకృతి ఆధారపడి ఉంటుంది. అయితే మన పూర్వీకులు 27 కార్తెలను నిర్దేశించి, తద్వారా ప్రతి పదిహేను రోజులకు జరిగే మార్పులను కూడా గమనించారు. ఒక్కో కార్తెకు ఒక్కొక్క లక్షణం ఉంటుంది. పెద్దలు చెప్పిన మాట చద్దన్నం మూట కదా.. ఆ మూటలో ఏముందో చూద్దామా..

కార్తె అనగానే గుర్తొచ్చేది రోహిణీ కార్తె. ఎండలు భగ్గుమనే కాలం. ఈ కార్తెలో రోళ్లయినా బద్దలవుతాయంటారు పెద్దలు. ఇది మే, జూన్‌ల నడుమ వస్తుంటుంది. ఈ ఎండలకు వంట భూములు బీటలు వారి, గుల్లబారతాయి. అప్పుడే రైతులు తొలకరి పంటకు ముందు పొలం పనులు ప్రారంభిస్తారు. ఈ కాలంలోనే మెరకపల్లాలు, సరిచేసుకోవడం, గట్లు సవరించుకోవడం వంటి పనులతో భూములను క్రమబద్ధీకరించుకుంటారు.

తరువాత మృగశిర కార్తె. ఈ కాలంలో రైతులు నారుమళ్లకు ఉపక్రమిస్తారు. ఈ సమయంలోనే నైరుతి రుతుపవనాలు వస్తాయి. తర్వాత వచ్చే ఆరుద్ర కార్తెతో వర్షాకాలం ప్రారంభం అవుతుంది. ఆరుద్రలో అడ్డెడు విత్తనాలు చల్లితే పుట్టెడు పండుతుందన్నది పెద్దల సామెత. తర్వాత వచ్చే పునర్వసు, పుష్యమి కార్తెలు కూడా నారుమళ్లకు అనుకూలంగా ఉంటాయి. సాధారణంగా ఈ కార్తెల్లో వర్షాలు తక్కువ పడి వరినాట్లకు బాగుంటుంది. ఈ కార్తెల్లోనే ఆషాఢం ఉంటుంది. ఆషాడంలో బోషాణాలు బద్దలయ్యేలా ఎండలు ఉంటాయయంటారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతుంటాయి. పనులకు ఆటంకం ఉండకూడదనే ఉద్దేశంతోనే కొత్త పెళ్లికొడుకులు అత్తవారింటికి వెళ్లకూడదని నిబంధన పెట్టారంటారు.

తర్వాత వచ్చే ఆశ్లేష, మఖ కార్తెల్లో వరినాట్లు వేస్తే ఆలస్యమైనట్టుగా భావించేవారు. మఖకార్తెలో మొండి గోడ మీద నాటిన మూనైనా పండుతుందనేది మరో సామెత. ఈ మఖకార్తెలో వరినాట్లు వేసినా పంటలు పండుతాయని నాటి పెద్దల భావన. పుబ్బకార్తె వర్షాలకు వరిచేలు ఉబ్బ చేస్తాయంటారు. అంటే అంత ఎక్కువ వర్షాలు పడతాయని అర్థం. తర్వాత ఉత్తర, హస్త కార్తెలు సాధారణంగా ఉంటూ వరిచేలు ఏపుగా పెరిగి దుబ్బు చేస్తాయి. వర్షాలు కూడా తగ్గుముఖం పడతాయి. భాద్రపద మాసం ఉండ్రాళ్ల తద్ది నుంచి ప్రకృతి శీతలం వైపు వయనిస్తుంది.


ఆరుద్ర కార్తెలో కమ్ముకున్న మేఘాలు

ఆ వెంటనే వచ్చే చిత్తకార్తెలో చిత్తజల్లులు అడపా తడపాగా పడతాయి. ఇక వర్షాకాలం అంత్యదశలో స్వాతి, విశాఖ కార్తెలు వస్తాయి. ఈ కార్తెలంటే రైతుల గుండెల్లో రైళ్లు పరుగెడతాయి. అప్పటి వరకు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సాగుచేసిన పంట ఈనిక, పాలు పోసుకునే దశకు వస్తుంది. సాధారణంగా ఈ కార్తెల్లోనే తుపాన్లు వస్తుంటాయి. విజయదశమి నుంచి అట్లతద్దికి తూర్పు మునాబులు వస్తాయని రైతులు అంటారు. తూర్పు గాలులతో క్షణక్షణానికి వచ్చే వర్షాలను తూర్పు మునాబులు అంటారు. పొయ్యిపై (పెనంపై) అట్టువేసి తిరగేసే లోపులో 60 జల్లులు పడతాయని ప్రతీతి. అట్లతద్దికి అటు ఇటుగా స్వాతికార్తె కలుస్తుంది. తర్వాత విశాఖ కార్తె వస్తుంది. స్వాతికార్తె చల్లగా చూసి, విశాఖకార్తె విసరకుండా వెళితే పండిన పంట ఇంటికి చేరినట్టే అనేది సామెత. దానికి తగ్గట్టుగానే ఈ రెండు కార్తెలు వచ్చే అక్టోబరు, నవంబరు నెలల్లో తుపాన్ల జోరు కనిపిస్తుంది. ఈ కార్తెల్లో వర్షాలు ఎక్కువగా కురిస్తే పండిన వరిచేలు పడిపోయి రైతులకు అన్నివిధాలా నష్టం వాటిల్లుతుంది. తరువాత నుంచి శీతాకాలం ప్రారంభమవుతుంది. మాఘమాసంలో మహాశివ రాత్రి రోజు నుంచి శివ, శివా అంటూ చలికాలం పోతుందంటారు. తర్వాత వేసవి మొదలవుతుంది.

చైత్రమాసం ఉగాదిరోజున రైతులు ఏరువాక సాగి వ్యవసాయ పనులకు శ్రీకారం చుడతారు. ఈ మూడు కాలాల్లో వరితో పాటు వివిధ రకాల పంటలు, ఫలసాయాలు వస్తుంటాయి. ఎవరు ఏ పనిచేసి ఎంత సంపాదించినా కడుపు నింపుకోవడానికి పట్టెడన్నం కావాలంటారు. అటువంటి పంటను పండించే రైతన్న, మూడు కాలాలూ బాగుండాలని వేయిదేవుళ్లకు మొక్కుకుంటాడు. మరి విధి వైపరీత్యమేమో కానీ.. కాల గతులు మారిపోయాయి. కరుణించాల్సిన వరుణుడు ముఖం చాటేస్తున్నాడు. భానుడు భగ్గు మంటున్నాడు. తననే నమ్ముకున్న పుత్రుడు తనలో ఎప్పుడు విత్తనం వేస్తాడా.. తాను ఎప్పుడు వాడి బొజ్జ నింపుతానా అని ఆర్తితో ఎదురుచూస్తోంది నేలతల్లి.

ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాం


లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు


జగనన్న సురక్ష పథకంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి


నడకుదురులో లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్న నాయకులు, అధికారులు


సమీక్షలో మాట్లాడుతున్న ఆర్డీవో సత్యనారాయణ

- ఎమ్మెల్యేలు కురసాల, ద్వారంపూడి
- జగనన్న సురక్షలో సర్టిఫికెట్ల అందజేత

కాకినాడ సిటీ: పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా, అవినీతి రహితంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకే ముఖ్యమంత్రి జగన్ జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. రూరల్ మండలం కొవ్వూరు పంచాయతీ పరిధిలో తారకరామానగర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులకు పలు సర్టిఫికెట్లు అందజేశారు. సీఎం జగన్ వలంటీర్ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ సుపరిపాలన అందిస్తుంటే టీడీపీ నాయకులు మాత్రం సిగ్గు, ఎగ్గూ లేకుండా ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే కన్నబాబు అన్నారు. అనుక్షణం ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తున్న సీఎం జగన్‌ను మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కన్నబాబు ప్రజలను కోరారు. అనంతరం తారకరామానగర్‌లో రూ.75 లక్షలతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆర్డీవో ఎస్‌వీవీ సత్యనారాయణ, డీఎల్‌డీవో పి.నారాయణమూర్తి, ఎంపీపీ గోపిశెట్టి పద్మజ, సర్పంచ్, ఉప సర్పంచులు పిల్లి చక్రరావు, పబ్బినీడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలకు సురక్ష

కాకినాడ: ప్రజలకు ఎలాంటి కష్టం లేకుండా అభివృద్ధి, సంక్షేమంతో పాటు సేవలు కూడా అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలో భాగమే జగనన్న సురక్ష పథకమని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక 16వ డివిజన్‌లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆ ప్రాంత ప్రజలు నమోదు చేసుకున్న సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. అర్హత ఉండి పథకాలు అందనివారిని గుర్తించి న్యాయం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. మంచి ఆలోచనతో ప్రజల పక్షాన ఆలోచించే ముఖ్యమంత్రి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. 16వ డివిజన్‌లో ఇప్పటికే దాదాపు అభివృద్ధిపనులు పూర్తిచేశామని చెప్పారు. కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని కూడా త్వరలోనే చేపడతామన్నారు. కౌడా చైర్‌పర్సన్ చంద్రశశీదీప్తి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, మార్కెట్‌కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, స్థానిక కార్పొరేటర్ పేర్ల జోగారావు, జగన్నాథన్ విజయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, పార్టీ నాయకులు, టీపీఆర్వో మానే కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు

కరప: నడకుదురు గ్రామ సచివాలయం-2లో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాన్ని ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి ప్రారంభించారు. ఈ నెలాఖరు వరకు ఆదాయ, నివాస, కుల, ఆధారవంటి 11 రకాల సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. సర్పంచ్ డేగల లలితకుమారి మాట్లాడుతూ సచివాలయం-2 పరిధిలో 770 దరఖాస్తులు వచ్చాయని, ఆయా లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్నట్టు తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు పైలా రామతులసి, వైఎస్సార్ సీపీ నాయకులు పైలా గోవిందు, పోతల లోవప్రసాద్, ఎంపీడీఓ కె.అప్పారావు, డీటీ కె.అనిల్‌కుమార్, గ్రామ కార్యదర్శి పీఎస్ఆర్‌వీ బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల మంజూరుకు చర్యలు తీసుకోండి

కాకినాడ సిటీ: జగనన్న సురక్ష కార్యక్రమంలో రెవెన్యూ సేవలపై తహసీల్దార్లు దృష్టి సారించాలని ఆర్డీఓ ఎస్‌వీవీ సత్యనారాయణ ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్లతో డివిజనల్ స్థాయి సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. ధ్రువపత్రాల మంజూరు వేగవంతం చేయాలని ఇందుకు ప్రణాళికాబద్ధంగా మండల స్థాయిలో ధ్రువపత్రాల మంజూరుకు ప్రత్యేక చర్యలు చేపట్టాని ఆదేశించారు.

నూరుశాతం సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కురసాల కన్నబాబు
- ఇంద్రపాలెంలో గడప గడపకూ

కాకినాడ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నవరత్న పథకాలు నూరుశాతం అమలయ్యేలా సీఎం జగన్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. బుధవారం ఇంద్రపాలెం పరిధిలోని సచివాలయం-2లో ఆయన గడప గడపకూ పర్యటించారు. సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించి పాదయాత్రలో గుర్తించిన అనేక సమస్యలతో పాటు ప్రజల విన్నపాల మేరకు నవరత్న సంక్షేమ పథకాలను మేనిఫేస్టోలో ప్రకటించి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నాలుగేళ్లుగా అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వప్న, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను, బీసీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనుసూరి ప్రభాకర్, రాధామనోహర్ పలివెల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దళారుల బెడద లేని సంక్షేమం

- గడప గడపలో ద్వారంపూడి


ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ: దళారీ వ్యవస్థకు దూరంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక 21వ డివిజన్ జె.రామారావుపేట, కోమలివారివీధి ప్రాంతాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలతో కలసి ఎమ్మెల్యే ద్వారంపూడి ఇంటింటికి వెళ్ళి నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందించిన ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు. గత టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలకు లంచం ఇస్తే తప్ప సంక్షేమ పథకాలు అందేవి కావన్నారు. దీని వల్ల లబ్ధిదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. అటువంటి దళారుల నుంచి పేద ప్రజలకు విముక్తి కల్పించేందుకు సీఎం జగన్ నేరుగా ఖాతాల్లోనే లబ్ధిని జమ చేయడం వంటి నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న,ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, మాజీ కార్పొరేటర్ బొర్రా రమణ, పలువురు మాజీ కార్పొరేటర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రూ.2.3 కోట్లతో అభివృద్ధి పనులు


కొండేలుపేటలో మత్స్యకార కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

కాకినాడ రూరల్: నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్‌లో నగరపాలక సంస్థ రూ.2.3 కోట్లుతో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్టు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. తొలుత రమణయ్యపేట శెట్టిబలిజపేటలో రూ.98 లక్షలతో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులకు శంకుస్థాపన చేశారు. 30 లక్షలతో కొండేలుపేటలో మత్స్యకార కమ్యూనిటీ హాలుకు, బొందగుంట వీఎస్‌లక్ష్మీ కళాశాల వెనుక ప్రాంతంలో రూ.97లక్షలతో రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులకు శంకుస్థాపన చేశారు. నగరపాలక సంస్థ ఎస్ఈ సత్యకుమారి, డీఈ వెంకట్రావు, ఏఈ రమేష్, వైఎస్సార్ సీపీ నాయకులు పాటి సూరిబాబు, గుత్తుల సూర్యప్రకాష్, మాజీ కార్పొరేటర్ వడ్డి మణికుమార్, ఏఈ రమేష్, యనమదల ప్రసాద్, కందికట్ల ప్రసాద్, పిల్లి గోవిందు, రవి, చీకట్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో 'హరీష్' సేవలు

బాలాజీచెరువు: జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో నీటి సమస్యలను పరిష్కరించేందుకు హరీష్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. స్థానిక ఐటీఐ ఆవరణలోని జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో బోరు బావి, మరుగుదొడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. ట్రస్ట్ చైర్మన్ తలాటం హరిష్ అధ్యక్షత వహించగా ఉపాధి కల్పనాధికారి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వసంతలక్ష్మి, జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శిరిష, హరీష్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

రోటరీ వృద్ధాశ్రమ చైర్మన్‌గా ధనసాగర్ ప్రసాద్

బోట్‌క్లబ్: రోటరీ వృద్ధాశ్రమ కమిటీ చైర్మన్‌గా ధనసాగర్‌ప్రసాద్, కార్యదర్శిగా సుబ్రహ్మణ్యారావు బాధ్యతలు స్వీకరించారు. స్థానిక రోటరీ క్లబ్‌లో బుధవారం రోటరీ వృద్ధాశ్రమ కమిటీ ప్రమాణస్వీకారం జరిగింది. సభ్యులుగా టీవీ బాలకృష్ణ, కాదా వెంకటరమణ, పద్మజావాణి, ముత్తా నవీన్, మురళీకృష్ణ, ఉషారాణి, ఎన్.గణేశ్వరరావు, ఎస్ఎస్‌వీ బలభద్రరాజు, ముంజులూరి విశ్వేశ్వరరావు, వడ్డాది ఆదిత్య చార్మినార్ వర్మ ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రోటరీ మాజీ గవర్నర్ ఎస్‌వీఎస్‌రావు మాట్లాడుతూ రోటరీ వృద్ధాశ్రమంలో కమిటీ సభ్యులు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు.

గృహ నిర్మాణ సంస్థ ఆవిర్భావ దినోత్సవం

బోట్‌క్లబ్ (కాకినాడసిటీ): ఏపీ గృహ నిర్మాణ సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక గృహ నిర్మాణశాఖ కార్యాలయంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి వివిధ సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించారు. సిబ్బంది రక్తదానం చేశారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సత్కరించారు. జిల్లా హౌసింగ్‌శాఖ అధికారి సుదర్శన పట్నాయక్ మాట్లాడుతూ జిల్లా పునర్విభజన అనంతరం జిల్లాలో 74 వేల ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. జగనన్న కాలనీల్లో అంతర్గత రహదారులు, విద్యుత్ సదుపాయం, తాగునీటి వసతి కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అద్దె చెల్లించని దుకాణాల సీజ్


దుకాణాలకు సీల్ వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

కాకినాడ సిటీ: కాకినాడ నగరపాలక సంస్థ ఆధీనంలోని మున్సిపల్ కాంప్లెక్స్ షాపుల లీజులు చెల్లించకపోవడంతో అధికారులు ఆ షాపులను సీజ్ చేసి బుధవారం తాళాలు వేశారు. మున్సిపల్ షాపులు అద్దెలకు తీసుకున్న వ్యక్తులు అధిక మొత్తంలో అద్దె బకాయిలు ఉన్నట్లు గుర్తించి 15 రోజులు గడువు ఇచ్చినా చెల్లించకపోవడంతో షాపులను సీజ్ చేసినట్లు మున్సిపల్ అధికారులు వివరించారు. మొదటి మూడు నెలల కంటే ఎక్కువ బకాయిలు ఉన్న షాపులకు 15 రోజుల చొప్పున గడువు ఇచ్చినట్లు తెలిపారు. గాంధీనగర్ మార్కెట్‌లోని మూడు షాపులు, ఆనందభారతి కాంప్లెక్స్‌లోని కొన్ని షాపులు, మార్కెట్టు ట్యాంకు ఏరియాలోని రెండు షాపులకు తాళాలు వేసి సీజ్ చేశారు. లీజుదార్లు అద్దెలను వెంటనే చెల్లించి సహకరించాలని కోరారు.

IN THE COURT OF THE 3rd ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA
O.S. No. 1028 of 2022
Between
CANARA BANK, Nagamallithota, Kakinada rep by its Authorized Attorney ... Plaintiff
and
K. JASON PAUL
Proprietor of OLIVET ... Defendant
To,
K. Jason Paul, Proprietor of OLIVET. S/o. Alexander Jaya Paul, Aged 30 Years, P 204, 2nd Floor, Jewel Meadows, Sarpavaram, Kakinada.
In the above matter the plaintiff filed this suit against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on 28-07-2023 at 10-30 am. Otherwise the matter will be disposed of in your absence.
G.S.M.N. SWAMY, G.A.S.S. JYOTHI, Advocates, KAKINADA - 4. Cell: 9886181397